తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం
29 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :



# క్యూ లైన్ కట్టు.. యూరియా బస్తా పట్టు..!

**సొసైటీ కేంద్రం వద్ద తెల్లవారుజాము నుండి యూరియా కొరకు రైతన్నల పడిగాపులు**

**సొసైటీకి యూరియా సకాలంలో సరఫరా చేయాలని రైతుల డిమాండ్**

**పి.ఏ.పల్లి,ఆగస్టు 28,(జనంసాక్షి):** నల్గొండ జిల్లా పి.ఏ.పల్లి మండలంలోని రైతుల పరిస్థితి దారుణంగా ఉంది.రైతులకు సకాలంలో యూరియా దొరకకపోవడంతో మిగతా 2లో

# పని రాక్షసుడు..

## కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి




**ఖమ్మం, (జనంసాక్షి):** ఆయన ఓ అధికారి... నిత్యం ఏదో ఒక పనిలో నిమగ్నమై ఉంటారు.. ఒక సాధారణ మనిషి అర్ధరాత్రి ఫోన్ చేసి సమస్య ఉంది అంటే అహర్నిశలు కృషి చేసి ఆ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తారు.. ఆయనే ఏదులాపురం మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి... ఆయనకు తగ్గట్టుగానే ఆయన సిబ్బంది ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నారు... మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు విలీన పంచాయతీ గ్రామాల్లో రోడ్లన్నీ జలమయం అయ్యాయి.. సమస్య పరిష్కారం కోసం స్వయంగా జలమయమైన రోడ్ల వెంట తిరుగుతూ.. సిబ్బందికి సూచనలు చేస్తూ.. ప్రజలకు భరోసా.. ధైర్యం చెబుతూతున్నారు.. ఆయన అంకితభావాన్ని మున్సిపాలిటీ ప్రజలు కొనియాడుతున్నారు..




## అరుంధతి యూత్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ఆగష్టు 28 (జనంసాక్షి)** వినాయకచవితి సందర్భంగా అరుంధతి యూత్ ఆధ్వర్యంలో గణపతి హోమం జరిపించి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి సాక్షాత్తు అరుణాచల శివుడే ప్రత్యక్షమయ్యేలా చేశారని యూత్ సభ్యులను అభినందించడం జరిగింది. అలాగే ఒరిస్సా, పూరి జగన్నాథ్ నుండి వికాస్ బృందం వచ్చి ప్రత్యేకంగా గణేషుడిని తయారు చేయడం గొప్ప విషయమని నవరాత్రులు భక్తి శ్రద్ధలతో పూజలు జరిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ , యూత్ అధ్యక్షులు జాలిగం విఘ్నేష్ , మాజీ కౌన్సిలరు పడిగల ప్రదీప్ , సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు , పెరుమాండ్ల ధరణి కుమార్, బండారు రవివర్ధన్, కరకాల సుదర్శన్, బట్టె సుదర్శన్, సిలివేరు రమేష్, చిలుకమారి గణేష్, బుషపాక ఈశ్వర్ బాబు, బర్రె నరేందర్, ఎడ్ల భరత్ , ఐలాపురం బాబు, దర్గాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను పరిష్కరించండి

## ఎమ్మెల్యే పాయంకు సీపీఎం వినతి

**బూర్గంపహాడ్ ఆగష్టు 28 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం పారిశ్రామిక వాడ సారపాకలో నెలకొన్న ప్రజాసమస్యలను పరిష్కరించాలని సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు గురువారం వినతిపత్రం అందజేశారు. బూర్గంపహాడ్ మండల పర్యటనకు వచ్చిన ఆయన ను సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం ఆయనకు ఇచ్చి సమస్యలు వివరించారు. సారపాక సుందరయ్యనగర్ లో మేడే కాలనీలో సీసీ రోడ్లు వేయలేదని, అక్కడ సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీలు, మంచినీరు, కరెంటు తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమస్యలను పంచాయతీ ఈవో, పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతిలో పేర్కొన్నారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను పరిష్కరించి సీసీ రోడ్లు వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు అబిదా, బత్తుల గోపాలరావు, నాగమణి, చంద్ర, శ్రీదేవి, సుజాత, బత్తుల ద్రౌపతి, రాధ, లక్ష్మి, రేణుక, కుమారి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.



# జనహిత ఎమ్మెల్యే బాలు నాయక్ మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్



**కొండమల్లేపల్లి, ఆగస్టు 28 (జనంసాక్షి):** అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటావని కొండమల్లేపల్లి గ్రామంలో ప్రతి కాలనీలో తిరిగి ప్రభుత్వ పథకాలతో ఎంత లబ్ధి పొందుతున్నారని ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించాలని లక్ష్యంతోనే గురువారం మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ అనే వినూత్న కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. తమ సమస్యలను విన్నవించుకునేందుకు ప్రజాప్రతినిధులు, అధికారుల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని ప్రజల వద్దకొచ్చే సమస్యలకు పరిష్కారం చూపేలా సరికొత్త కార్యక్రమాలకు ఎమ్మెల్యే బాలు నాయక్ శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యే, అధికారులు ఒకేచోట ఉన్నట్లయితే అక్కడికక్కడే పరిష్కారమయ్యే సమస్యలు చాలా ఉంటాయని భావించి ఎమ్మెల్యే బాలు నాయక్ క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పట్టణాల, గ్రామాల బాట పట్టారు. మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమం పేరిట ప్రజల్లోకి వెళ్తూ సమస్యలను పరిష్కరిస్తున్నారు. క్షేత్రస్థాయి పర్యటనల్లో ఎమ్మెల్యే దృష్టికొచ్చే పలు రకాల సమస్యలను అధికారులు అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. అయితే ప్రధానంగా మిషన్ భగీరథ, నేలకొరిగిన విద్యుత్తు స్తంభాలు, వేలాడే వైర్లు, డ్రైనేజీ, రోడ్లు, పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకెళ్తున్నారు. సంబంధిత సమస్యల పరిష్కారానికి అధికారులను ఎమ్మెల్యే బాలు నాయక్ ఆదేశిస్తుండటంతో మిగతా 7లో



పి.ఏ.పల్లి భక్తిశ్రద్ధలతో కొలువుదీరిన గణనాథుడు..!



# అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా మార్చడమే లక్ష్యం

## పలు సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం





**బూర్గంపహాడ్ ఆగష్టు 28 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం పారిశ్రామిక వాడ సారపాకతో పాటు గ్రామాల్లో అంతర్గత రహదారులను సీసీ రోడ్లుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలో పర్యటించిన ఆయన తాళ్లగొమ్మూరు, కోయగూడెం, సారపాక పంచాయతీల్లో రూ.65 లక్షలతో నిర్మించిన 12 సీసీ రోడ్లను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ గ్రామాలకు మౌలిక సౌకర్యాలు కల్పించడంలో భాగంగా సీసీ రోడ్లను నిర్మించడం జరిగిందని, గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజాశ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం ఆయన సారపాక, పలు ప్రాంతాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం గోదావరి బ్రిడ్జి వద్దకు చేరుకొని గోదావరి నదీ ప్రవాహ ఉధృతి ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కే ఆర్ కె ప్రసాద్, ఎంపీడీవో జమలారెడ్డి, పంచాయతీరాజ్ డీఈ పొదెం వెంకటేశ్వర్లు, ఏఈ చారి, కార్యదర్శులు కంది మహేష్, తలగాని మురళి, శ్రీకాంత్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి, బాదం రమేష్ రెడ్డి, భజన ప్రసాద్, చల్లా వెంకటనారాయణ, మహిమూద్ ఖాన్, కాంగ్రెస్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, బేబీ, వారాల వేణు, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, క్రాంతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా వినాయక చవితి వేడుకలు

### మండపాల్లో కొలువుదీరిన మహా గణనాథులు

**కొండమల్లేపల్లి, ఆగస్టు 28 (జనంసాక్షి):**
వినాయక చవితి వేళ వాడ వాడల ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. భక్తులు ఇంటింటా గణనాథుడ్ని ప్రతిష్టించి కుటుంబ సభ్యులంతా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతి తనయుడికి ఇష్టమైన నైవేద్యాలు సమర్పించారు. ఎక్కడికక్కడ లంబోదరుడి ప్రతిమలు భారీ స్థాయిలో వెలిశాయి. అనంతరం గణపతి నవరాత్రులు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పనుల్లో అడ్డంకులు లేకుండా చూడాలంటూ విఘ్నేశ్వరున్ని అంతా వేడుకున్నారు. వినాయక చవితి సందర్భంగా కొండమల్లేపల్లి మండల వ్యాప్తంగా ఊరూరా వాడవాడలా ఆధ్యాత్మిక శోభ కుల మతాలకు అతీతంగా వెల్లివిరిసింది. ఇంటింటా గణనాథుడ్ని ప్రతిష్టించి కుటుంబ సభ్యులంతా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కొన్ని గ్రామాలలో గణనాథులు అందంగా విభిన్న రూపాల్లో కొలువుదీరారు. చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు వినాయకుని సేవలో తరించారు. మండల కేంద్రంలో గణేష్ మండప నిర్వాహకులు ఈసారి భారీ వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు. వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా విద్యుత్ దీపాలంకరణతో పందిళ్లు ఏర్పాటు చేశారు. పట్టణ కేంద్రంలోని శివజ్యోతి నగర్ లో విఘ్నేశ్వరుడి



ప్రతిమను ప్రత్యేకంగా అలంకరించి వేద పండితుల మంత్రోచ్చారణలతో గణపతికి పంచామృతాభిషేకం, నూతన వస్త్రాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తొలిరోజు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం శివజ్యోతి నగర్ గణేష్ మండప కమిటీ సభ్యులు మాట్లాడుతూ గణనాథుడికి ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమాలు నిర్వహించి నవరాత్రులు పూర్తయ్యే వరకు సాయంత్రం వేళల్లో మహిళలు చిన్నారులు యువకులచే ఎంతో భక్తి శ్రద్ధలతో చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటాలు, భజన కీర్తనలు నిర్వహిస్తామన్నారు. ఏ కార్యక్రమం ప్రారంభించినా తొలి పూజ అందుకునే ఇలవేల్పు గణనాథుడు. సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా సకల గణాలకు అధిపతిగా గణపతి పురాణ కాలంనుంచి పూజలు అందుకుంటున్నారు. వినాయకుడు అంటే విశిష్ట నాయకుడని సకల విఘ్నాలను హరించేవాడు విఘ్నేశ్వరుడని విజయాలు ప్రసాదించే దైవం విఘ్నేశ్వరుడు మనలో ఉన్న పాపాలు తొలగిపోతే మంచి బుద్ధి కలుగుతుందన్నారు. గణపతి ఆరాధనల ద్వారా మంచి బుద్ధి కలిగి, మనిషి ప్రయాణం మోక్షం దిశగా సాగాలని గణపతి అనుగ్రహం కూడా తోడైతే మోక్షం లభిస్తుందని భక్తుల నమ్మకం అని అన్నారు. అందుకే తెలివికి దేవుడిగా గణపతిని ఆరాధిస్తారన్నారు. కోరిన విద్యలకెల్ల గురువు గణేశుడు అని స్వామిని పూజించడం అధిక ప్రాధాన్యతను ఇస్తారన్నారు. అందుకే విద్యార్థులతో గణపతిని ఆరాధింపజేసే సత్సంప్రదాయం మనకు ఉందన్నారు. గణం అంటే గుంపు అని సమూహాన్ని నడిపే పాలకుడు గణపతి అని నాయకత్వ లక్షణాలకూ ఆయనే అధినాథుడు కోరినవి సిద్ధింపజేయడంతో వరసిద్ధి వినాయకుడు అనే పేరు పొందాడన్నారు. దుఖం, అజ్ఞానం, దారిద్ర్యం వంటి బాధలు ప్రగతికి అడ్డంకులు. వాటినే విఘ్నాలు అంటారని అలాంటి విఘ్నాలను పోగొట్టి విజయాలు ప్రసాదించే దైవం విఘ్నేశ్వరుడని భక్తులు భావిస్తారని మండప నిర్వాహకులు తెలిపారు. గణపతి పూజలలో భాగంగా విగ్రహ దాత చలమల యాదగిరి రెడ్డి ఇందిర దంపతులు తొలిరోజు పూజలు నిర్వహించారు.

# శివజ్యోతి నగర్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**కొండమల్లేపల్లి, ఆగస్టు 28 (జనంసాక్షి):**
దేవరకొండ నియోజకవర్గప్రజల సమస్యల పరిష్కారం కొరకు నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. గుడ్ మార్నింగ్ అంటూ జనహిత ఎమ్మెల్యే బాలు నాయక్ మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ పేరుతో నేరుగా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులతో వెంటనే చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు నేరుగా వివరిస్తున్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని శివజ్యోతి నగర్ కాలనీలో ఎమ్మెల్యే బాలునాయక్ పర్యటించారు. ఎమ్మెల్యేకు శివజ్యోతి నగర్ కాలనీలో అపూర్వ ఘన స్వాగతం లభించింది. శివజ్యోతి నగర్ కాలనీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్ కు కాలనీ పుర ప్రముఖులు, కాలనీవాసులు అమితంగా గౌరవించే బంగారు సూర్యప్రకాష్ ఎమ్మెల్యే బాలునాయక్ కు శివజ్యోతి నగర్ కాలనీ ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యేకు కాలనీ సమస్యలు వివరించారు. శివజ్యోతి నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, సిసి రోడ్లు, కరెంట్ స్తంభాలు సరిగా లేకపోవడం వల్ల కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, పగలు రాత్రి వేళల్లో పాములు ఇళ్లల్లోకి చొరబడుతున్నాయని దీంతో కాలనీవాసులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని గ్రామపంచాయతీ సిబ్బంది చెత్త సేకరించడానికి మా కాలనీకి రావడం లేదని వెంటనే శివజ్యోతి నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బాలునాయక్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే అన్ని సమస్యలకు పరిష్కారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, తహసిల్దార్ నరేందర్, ఆర్ఐ శ్రీనివాస్, గ్రామపంచాయతీ సెక్రటరీ



డాకు నాయక్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, కాసర్ల వెంకటేశ్వర్లు, పసునూరి యుగేందర్ రెడ్డి, కుంభం శ్రీనివాస్ గౌడ్, కొడిదల వెంకటయ్య, ఎండి నజీర్ మౌలానా, పాశం వేణుగోపాల్ రెడ్డి, ముత్తోజు జయశంకర్, పాశం శ్రీకాంత్ రెడ్డి, ఉట్కూరి ముత్యం రెడ్డి, పిల్లి సత్యనారాయణ, యాదగిరి నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుల, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# క్యూ లైన్ కట్టు..యూరియా బస్తా పట్టు..!

ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం వద్ద తెల్లవారుజామున నుండే రైతులు క్యూ లైన్ యందు వేచి ఉంటున్నారు.ఒక్క వ్యక్తికి కేవలం రెండు బస్తాల చొప్పున ఇస్తుండడంతో తమ పనులను వదులుకొని భార్య,భర్త మరియు తమ బంధువులను తీసుకొని వచ్చి యూరియా కొరకు క్యూలైన్ యందు పడిగాపులు కాస్తున్నారు.క్యూలైన్ వద్ద రైతుల దగ్గర పాస్ బుక్కు, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకునే సమయంలో కొంతమంది రైతులకు,పోలీసు వారికి మధ్య వాగ్వాదం జరిగింది.బుధవారం ఒక లారీ లోడు (444) బస్తాల యూరియా రావడంతో గురువారం వ్యవసాయ శాఖ,సొసైటీ అధి కారులు పోలీసుల సహకారంతో టోకెన్ ద్వారా ఆ బస్తాలను రైతులకు పంపిణీ చేశారు.చాలా మంది రైతులకు యూరియా దొరకక వెనుదిరిగారు. పత్తి,వరి పంటలకు నత్రజని అందక మొక్కలలో ఎదుగుదల లేదని, పంట లలో ఎదుగుదల లేకపోవడం వల్ల దిగుబడి కూడా చాలా తక్కువ వస్తుందని చాలామంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.యూరియా సరఫరా లో జాప్యం లేకుండా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి యూరియాను ఎక్కువ మోతాదులో సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

**రైతులకు యూరియా సరిపడా ఉంది :రావుల పాండు,మండల వ్యవసాయ శాఖ అధికారి**

ఉమ్మడి పి.ఏ.పల్లి మండలంలోని రైతులకు యూరియా సరిపడా ఉందని రైతులు ఎవరు కూడా ఆధైర్య పడోద్దని అన్నారు.ఫర్టిలైజర్ దుకాణాల యందు నానో యూరియా ఉందని పంట పొలాలకు స్ప్రే చేయడం వల్ల దిగుబడి కూడా ఎక్కువ వస్తుందని ఆయన రైతులకు సూచించారు.ప్రస్తుతం పంట పొలాలకు యూరియా చల్లుకునే రైతులు మాత్రమే యూరియాకు రావాలని,ఇంటిదగ్గర స్టాక్ పెట్టుకోవడం వల్ల నత్రజని శాతం తగ్గుతుందని అన్నారు.

# తాలిపేరు ప్రాజెక్టులో 24 గేట్లు ఎత్తివేత



చర్ల (జనంసాక్షి): చర్ల మండలంలోని తాలి పేరు మధ్యతర ప్రాజెక్టులో వరద ఉధృతి భారీగా పెరుగుతోంది. జలాశయం ఎగువన ఛత్తీస్గఢ్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టుకు గురువారం భారీ గా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో 24 గేట్లు ఎత్తి ఉంచి దాదాపు 44 వేల క్యూసెక్కుల మేర వరద నీటిని దిగువ కు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో వరద పరిస్థితిని డీఈ తిరుపతి , ఏఈ సంపత్ ఉన్నారు. ప్రాజెక్టులో సిబ్బందిని అప్రమత్తం చేశారు.





## పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ జాబితా డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ప్రదర్శన

ఖమ్మం రూరల్,ఆగస్టు 28 (జనంసాక్షి) ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా గురువారం ఖమ్మం రూరల్ మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో కార్యదర్శులు ఆయా పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ ఓటరు జాబితాకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషనన్ను ప్రదర్శించారు. ఖమ్మం రూరల్ మండలంలో ఏదులాపురం మున్సిపాలిటీ విభజన అనంతరం 21 పంచాయతీలు గా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ పంచాయతీల పరిధిలో మొత్తం 35,796 మంది ఓటర్లు ఉండగా వారిలో మహిళా ఓటర్లు 18,640 మంది కాగా, పురుష ఓటర్లు 17,154 మంది ఉన్నారు. మరో ఇద్దరు ఇతర ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెల్పారు. అత్యధికంగా ఎం.వెంకటాయ పాలెం గ్రామ పంచాయతీలో 3,746 మంది ఓటర్లు ఉండగా అత్యల్పంగా దారేడు పంచాయతీలో 709 మంది ఓటర్లు ఉన్నారు. శుక్రవారం జిల్లా స్థాయిలో ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయనున్నారు. ఈ నెల 30న మండలంలో మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం అనంతరం వారి నుంచి అభ్యంతరాల సేకరణ తర్వాత ఓటరు తుది జాబితా ఖారారు కానుంది.

## యూరియా కొరతను నివారించాలి

### తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ ధర్నా



బూర్గంపహాడ్ ఆగష్టు 28 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతులకు సరిపడా ఎరువులు, యూరియా ఇవ్వాలని, యూరియా కొరతను నివారించాలని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ తహశీల్దార్ కార్యాలయం వద్ద నాయకులు ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మువ్వా వెంకటేశ్వరరావు(లడ్డా) మాట్లాడుతూ యూరియాను సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని, యూరియా కోసం మండలంలో రైతులు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వాలకు పట్టవా అని ప్రశ్నించారు. రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు యూరియా అమ్మకాలను నివారించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రైతులకు సరిపడా ఎరువులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రైతులకు యూరియా సరఫరాలో కొరతను నివారించకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పేరాల శ్రీనివాసరావు, అలవాల సీతారామిరెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి సబ్బా నాగేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి బాలకృష్ణ, నాగరాజు, రాజేష్, జగ్గయ్య, సుధాకర్, నాగేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ముక్తాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ

భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 28(జనం సాక్షి): భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోనిముక్తాపూర్ లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీ శారద సేవా ట్రస్ట్ వారు స్పోర్ట్స్ డ్రెస్సులను విరాళంగా అందించారు. గత ఏడాది కూడా బ్యాగుల పంపిణీ చేసినట్టు గుర్తుచేసుకుంటూ, ఈ ఏడాది స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేయడం పట్ల పాఠశాల హెడ్ మాస్టర్ పంతులు మధుబాబు ఆనందం వ్యక్తం చేశారు. జీవితాన్ని ప్రేమతో, సేవతో కొనసాగిస్తే ప్రపంచం ఆనందమయంగా మారుతుందని మాతా శారదమ్మ సూచించారు. నేటి బాలలే రేపటి విలువలతో కూడిన పౌరులుగా ఎదుగుతారని మాతా శ్రీలక్ష్మి, మాతా సుకుమ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక, సామాజిక వేత్త సుభాష్ చంద్రబోస్, లక్ష్మి, రేణుక, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## జనహిత ఎమ్మెల్యే బాలు నాయక్ మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్



అక్కడిక్కడే సమస్యలు పరిష్కారమవుతు న్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమం నిజంగా ఒక వినూత్న ఆవిష్కరణ అని ప్రజల హృదయాలకు దగ్గరైన కార్యక్రమమే కాకుండా ప్రజల సమస్యల పరిష్కారానికి కూడా సమర్థవంతమైన మార్గం అని ప్రజలతో నడుస్తూ ప్రజల కోసం పనిచేస్తూ ఆయన నిజమైన జనహిత ఎమ్మెల్యేగా నిలుస్తున్నారని ప్రతి క్షణం ప్రజల కొరకు ప్రతి అడుగు సంక్షేమం వైపు వెళ్లడం ఎమ్మెల్యే బాలు నాయక్ దూరదృష్టికి నిదర్శనమని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తానని నియోజకవర్గం మొత్తం పర్యటించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలు నాయక్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, తహసిల్దార్ నరేందర్, ఆర్ఐ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రటరీ డాకు నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిశెట్టి సుధాకర్, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, పసునూరి యుగేందర్ రెడ్డి, కొర్ర రామ్ సింగ్, కిన్నెర హరికృష్ణ, గంధం సురేష్, నీలం శ్రీనివాస్ యాదవ్, కొట్ల జగదీష్ పటేల్, ఎండి నజీర్ మౌలానా, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని మార్నింగ్ వాక్ విత్ పీపుల్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్ కు వినతి పత్రం అందజేసిన తెలంగాణ జాగృతి నియోజకవర్గ కన్వీనర్ కర్ణకంటి రజనీకాంత్..

జనంసాక్షి @ కొండమల్లేపల్లి..

# మంచి పనులకు విఘ్నాలు తొలగాలి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): ప్రజలందరికీ సకల సుఖాలు కలగాలని,మంచి పనులకు విఘ్నాలు తొలగిపోయి అందరికీ విజయాలు సిద్ధించాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ ఆకాంక్షించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భూమిరెడ్డి హాస్పిటల్ వద్ద చల్లా బ్రదర్స్ చల్లా లక్ష్మీకాంత్,చల్లా లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో మట్టితో చేసిన వినాయకుని విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి బంకమట్టి వినాయకుని విగ్రహాలు, క్లాత్ బ్యాగ్స్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో బంకమట్టి విగ్రహాలు, క్లాత్ బ్యాగుల పంపిణీ కార్యక్రమంను నిర్వహిస్తున్నామని తెలిపారు. మట్టి విగ్రహాలు వాడటం వలన వాతావరణ కాలుష్యం తగ్గుతుందని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాల వలన నీరు కలుషితమై ఎన్నో జీవరాసుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య ప్రముఖులు కర్నాటి కిషన్, బోమ్మిడి లక్ష్మీనారాయణ,రాచర్ల కమలాకర్, తోట శ్యామ్ ప్రసాద్, మిట్టపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో వివిధ రకాల ఆకృతులతో కొలువుదీరిన గణనాథుడు

**ఖమ్మం , ఆగష్టు 28 (జనంసాక్షి):**
ఖమ్మం నగరంలో వినాయక చవితి పండుగ సందర్భంగా సంబరాలు అంబరాన్నిఅంటుతున్నాయి వీధి వీధికీ అనేక వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. వివిధ రకాల ఆకృతులతో గణనాథులు కొలువుదీరారు,అదిరిపోయే సెట్టింగ్‌లు, విద్యుత్ కాంతులతో మండపాలు జిగేల్‌మంటున్నాయి. వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. వివిధ రూపాల్లోని లంబోదరుడు మండపాల్లో కొలువుదీరి భక్తుల పూజల పూజలు చేసి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు పలువురు స్వచ్ఛందంగా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు పలువురు స్వచ్ఛందంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.








# మానసిక వ్యాధి తో బాధపడుతూ బ్రిడ్జి పై నుండి దూకియువకుడు ఆత్మహత్య

**పాలేరు ఆగస్టు (28) జనంసాక్షి**



మానసిక. వ్యాధి తో బాధపడుతూ బ్రిడ్జి పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన తిరుమలాయ పాలెం మండలం రాకాసి తండా గ్రామంలో జరిగింది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారంమరిపెడ మండలం విరారం గ్రామానికి చెందిన సిద్ధముల ఆదెమ్మ తన చిన్న కుమారుడు మునేష్ (25)ను తన పెద్ద కుమారుడు కోడలుతో కలిసి వారి ఆటోలో నే తీసుకుని. బూత వైద్యుడు దగ్గరకు చిలోకోయల పాడు వెల్తున్న క్రమంలో రాకాసి తండా వద్దకు వచ్చేవరకు బ్రిడ్జి వద్ద బురద గుంతలు ఉండే వరకు ఆటో నెమ్మదిగా వెళుతుంది అకస్మాత్తుగా ఆటోలో నుండి దూకి బ్రిడ్జి పై నుండి ఏటి లో దూకి. ఆత్మహత్య చేసుకున్న దాని.రాత్రి సమయం కావడంతో ఎంత గాలించినా శవం కూడా దొరక లేదు గురువారం ఉదయం శవం దొరికిన ది అని అతని అన్నయ్య ఉప్పలయ పిర్యాదు మేరకు స్థానిక ఎస్ ఐ కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కస్తూర్బా గాంధీ పాఠశాల వసతి గృహం సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్..



**బూర్గంపహాడ్ ఆగష్టు 28 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని గౌతమిపురం లో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాల వసతి గృహాన్ని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో రిజిస్టర్ ను తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరాతీశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా... నాణ్యమైన భోజనం అందిస్తున్నారా, విద్యాబోధన మంచిగా చేస్తున్నారా తదితర వాటిని అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని సూచించారు. హాస్టల్ విద్య, ఇతర సౌకర్యాలపై స్పెషలాఫీసర్ సుశీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సారపాకలో బ్రిడ్జి సమీపంలో డివైడర్ ను పరిశీలించి మొక్కలు నాటించాలని సూచించారు.



# నాగిరెడ్డి పల్లి గ్రామం దగ్గర లో లెవల్ నుండి హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలి

**భువనగిరి -చిట్యాల రహదారి నాగిరెడ్డిపల్లి దగ్గర హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం చేయాలని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్రెడ్డి కి వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్ చుక్క స్వామి**

**భువనగిరి రూరల్, ఆగష్టు 28 (జనంసాక్షి)**
మండలం లోని నాగిరెడ్డి పల్లి గ్రామం దగ్గర లో లెవల్ నుండి హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని భువనగిరి శాసనసభ్యులుఅనిల్ కుమార్ రెడ్డి కి తన నివాసంలో కలిసి భువనగిరి నుండి చిట్యాల రహదారి కల్వర్టు వర్షాల ఉధృతికి పైనుంచి వచ్చినటువంటి నీటి ప్రవాహం వల్ల రహదారి రాకపోకలు పూర్తిగా నిలిచిపోవడంతో ఇక్కడి ప్రాంతాల ప్రజలకు దూరప్రాంతాలకు వెళ్లే ప్రజలకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇది అనేక సంవత్సరాల నుంచి భారీ వర్షాలు వచ్చినప్పుడు ఇలాంటి పరిస్థితి వస్తున్నదని ఇట్టి విషయం గురించి స్థానిక శాసనసభ్యులకు తెలియజేసి అక్కడ ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరడం జరిగింది. దానికి స్థానిక శాసనసభ్యులు పూర్తి స్పందించి అట్టి బ్రిడ్జిని తక్షణమే మంజూరు చేయిస్తానని తెలియజేయడం జరిగింది. నాగిరెడ్డిపల్లి గ్రామానికి అర్హత కలిగిన నిరుపేదలకు మరిన్ని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమానికి రావి సురేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ చుక్క స్వామి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె కరుణాకర్, ఎస్. కే జమాల్ వనగంటి బాలు, ఎస్. కే షఫీ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా రైతులకు అందించాలి

## జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు రామ్ చందర్




**టేకులపల్లి, ఆగస్టు 28 (జనంసాక్షి):** యూరియా కొరత లేకుండా రైతులకు తక్షణమే అందించాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు గుగులోతు రామచందర్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు గురువారం టేకులపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు యూరియా కొరత ఉన్నందున తక్షణమే యూరియా కొరతను భర్తీ చేసి రైతులకు అందించాలన్నారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ తోలెం బాబుకి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో అన్నిమండలాల్లో రైతంగానికి సరిపడా యూరియా సరఫరా చేయడంలో రైతాంగానికి సరిపడా యూరియా సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయి. అప్పులు చేసి సాగు ప్రారంభించిన రైతులు సకాలంలో యూరియా అందకపోవటంతో అప్పుల ఊబిలో కురుకుపోయే ప్రమాదం ఏర్పడిందని, ఈ పరిస్థితుల్లో సిపిఐ అనుబంధ ఏఐకేఎస్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు నిర్వహించి వినతి పత్రాన్ని ప్రజా సంఘాల శ్రేణులతో అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి అయిత శ్రీరాములు, గుగులోతు శ్రీను, తేజావత్ మధు, జినుక వెంకన్న, తేజవత్ శ్యాం బాబు, సమ్మయ్య,లక్ష్మణ్,నరేందర్, గుగులోతు సోనీ, జోగా కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.





# గోసంగి భాష కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్

పి.ఏ.పల్లి,ఆగస్టు 28,(జనంసాక్షి)
పి.ఏ.పల్లి మండలంలోని పావురాలగట్టు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోసంగి భాష కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ పావురాలగట్టు నందు వారి స్వగృహానికి వెళ్ళి గోసంగి భాష చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రభుత్వం నుండి వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు ఉన్నారు.



# సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు నిజాలు తెలుసుకొని మాట్లాడు

- హైకోర్టు స్టే ఎవరికి అనుకూలంగా ఉందో తెలుసుకోండి
- బోనకల్ సిపిఎం పార్టీ కార్యదర్శి కిలారు సురేష్ ఆగడాలు అడ్డుకోండి
- తమ మధ్య వివాదాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,నందినీలను లాగడం తగదు
- చొప్పకట్లపాలెం రైతులు నంజాల నాగేశ్వరరావు, నంజాల ఝాన్సీల ఆవేదన



**చింతకాని , ఆగష్టు 28 (జనంసాక్షి):** చింతకాని మండల కేంద్రంలో బోనకల్లు మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన నంజాల నాగేశ్వరరావు, ఝాన్సీలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతకాని మండలం నాగులవంచ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 287/ఆ 1,287/ ఆ2 నంబర్లలో మూడు ఎకరాల వ్యవసాయ భూమి ఉన్నదని అవసరాల నిమిత్తం భూమిని మా గ్రామానికి చెందిన చలమల హరికిషన్ రావుకు అమ్మచూపామన్నారు. ఇది అదునుగా ప్రస్తుతం బోనకల్ మండలం సిపిఎం కార్యదర్శిగా ఉన్న కిలారి సురేష్ బయాన అగ్రిమెంట్ అని చెప్పి అగ్రిమెంట్ పేపర్లలో స్వాధీన అగ్రిమెంటు రాసుకున్నాడని, నిరక్షరాక్షులమైన మేము ఆ విషయం తెలుసుకోలేకపోయామన్నారు. విషయం తెలుసుకున్న మా కుటుంబ సభ్యులు భయానా పైసలు వడ్డీతో సహా చెల్లించి ఇస్తామని చెప్పినా కూడా జిల్లా కోర్టుకెళ్లి కరోనా సమయంలో డిక్రి తెచ్చుకున్నారనీ వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న మేము సైతం గౌరవ తెలంగాణ హైకోర్టులో అతను తెచ్చుకున్న డిక్రీల అన్నింటిపై స్టే తెచ్చుకున్నామన్నారు. భూమి తమ ఆధీనంలోనే ఉందని కావాలని కిలారి సురేష్ అనే వ్యక్తి కొంతమంది అనుచరులతో పదే పదే అక్రమంగా నా భూమి లోకి ప్రవేశించి నన్ను నా కుటుంబ సభ్యులను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నాడని వారు వాపోయారు. గతంలో కూడా పలుమార్లు దౌర్జన్యానికి పాల్పడి కర్రలతో మాపై వారి అనుచరులతో దాడి చేపించిన చరిత్ర కిలారు సురేష్ దన్నారు. విషయం తెలుసుకోకుండా జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పోలీసులపై, తమపై, కాంగ్రెస్ నాయకులు పై అసత్య ఆరోపణలు చేయడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకొని మాట్లాడాలని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గతంలో నేను సిపిఎం సభ్యుడిని పార్టీ మారానని కక్షగట్టి బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్ అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఇది ఎంతవరకు న్యాయమని జిల్లా సిపిఎం నాయకులను ప్రశ్నించారు. బోనకల్ మండలంలో కిలార్ సురేష్ చేస్తున్న ఆగడాలను తెలుసుకొని వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అన్యాయంగా మా పొలాలను దక్కించుకోవాలని చూడడమే కాకుండా అభివృద్ధి ప్రదాత, పేదల సంక్షేమమే పరమాదిగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దంపతులపై ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా మా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు పై కూడా వారు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గ్రామాలు ప్రశాంతంగా ఉండి పాడిపంటలతో నిత్యం కళకళలాడాలని కోరుకునే భట్టి విక్రమార్కను విమర్శించే స్థాయి మీకుందా అంటూ నాగేశ్వరరావు ఝాన్సీలు ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టు స్టే ఎవరికి అనుకూలంగా ఉందో తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదని నిజాలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు.లితెలంగాణ హైకోర్టు నంజాల నాగేశ్వరావు కి అనుకూలంగా ఇచ్చిన స్టే ని దాచిపెట్టి కిలారు సురేష్ తనకు అనుకూలంగా ఉన్న జిల్లా కోర్టు ఆర్డర్ ని మాత్రమే చూపిస్తూ సిపిఎం జిల్లా నాయకత్వాన్ని తప్పు దారి పట్టిస్తున్నాడు. ఇకనైనా చైతన్య వంతమైన జిల్లా నాయకత్వం కిలారు సురేష్ మోసాన్ని గ్రహించాలని కోరుతున్నాం.కిలారి సురేష్ సిపిఎం మండల కార్యదర్శి పదవిని అడ్డుపెట్టుకొని గ్రామంలో కూడా పలు అరాచకాలకు అక్రమాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. హైకోర్టు స్టేను ఉల్లంఘించి పదేపదే అక్రమాలకు దౌర్జన్యాలకు పాల్పడుతున్న కిలారి సురేష్ ను కాపాడేందుకు సిపిఎం పార్టీ నాయకత్వం ప్రయత్నించడం దారునమన్నారు.లిపరిస్థితి ఇలానే కొనసాగితే బోనకల్ మండల సిపిఎం ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నాం.కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు నంజాల సుధాకర్, చందన తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ ముసాయిదాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

## ఎంపీడీవో సునీల్ కుమార్



**పినపాక, ఆగస్టు 28(జనం సాక్షి):** పినపాక మండలము లోని 23 గ్రామ పంచాయితీలలో ఎన్నికల పోలింగ్ కేంద్రముల ముసాయిదా జాబితా ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని పిరపాక ఎంపీడీవో సునీల్ కుమార్ కోరారు. గురువారం ఆయన పినపాక మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ ఓటర్ ముసాయిదా జాబితాను మండల ప్రజా పరిషత్ నోటీసు బోర్డ్ నందు, గ్రామపంచాయతీ కార్యాల యాల వద్ద కూడా ప్రచురించా మని తెలియజేశారు.పోలింగ్ కేంద్రముల ఏర్పాటు విషయములో, ముసాయిదా ఓటర్ల జాబితాల ఏమైనా అభ్యంతరములు ఉన్న ఈ నెల 30 వరకు సహాయ జిల్లా ఎన్నికల అధికారి కి లేదా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల ప్రజా పరిషత్ పినపాక వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరారు.

# పినపాక జర్నలిస్టుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

## నూతన అధ్యక్షులుగా సత్రపల్లి సారయ్య




**పినపాక, ఆగష్టు 28(జనం సాక్షి):** పినపాక మండల పినపాక జర్నలిస్టుల సంఘం నుతన కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగింది. పినపాక మండల కేంద్రంలోని నూతన పినపాక జర్నలిస్టుల సంఘం కార్యాలయం లో "గౌరవ సలహాదారు" యాగ మాటి గంగాధర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో నూతన పినపాక జర్నలిస్టుల సంఘం ఎన్నిక గురించి తీర్మానించడం జరిగింది. కమిటీ సభ్యుల నిర్ణయం ప్రకారం ఏకగ్రీవంగా పినపాక జర్నలిస్టుల సంఘం కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఒక సంవత్సరం పాటు కొనసాగుతుందని కమిటీ సభ్యులు తీర్మానించారు. గౌరవ అధ్యక్షులుగా కొత్త దామోదర్ గౌడ్(నేటి గద్దర్), నూతన కమిటీ అధ్యక్షులుగా సత్రపల్లి సారయ్య(ప్రజాజ్యోతి), ప్రధాన కార్యదర్శి అత్తే లక్ష్మణ్(విజయక్రాంతి), ఉపాధ్యక్షులుగా వాగబోయిన సాంబశివరావు(న్యూస్ 10), కోశాధికారిగా కన్నె రమేష్(పీపుల్స్ జడ్జిమెంట్), కమిటీ సభ్యులుగా గొడిశాల చంద్రం(జనం సాక్షి), పదాల రాము(టైమ్ టుడే)లను నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఆర్యవైశ్య పేద మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం



**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రరావు ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ప్రముఖ ఆర్యవైశ్య రియల్ ఎస్టేట్ వ్యాపారి కేసా సత్యం- వాణి దంపతులు వారి కుమారులు కళ్యాణ్ కుమార్ - ఝాన్సీ , హరీష్ కుమార్ - మౌనిక ల ఆర్థిక సహకారంతో ఖమ్మం జిల్లాలోని పదిమంది పేద మెరిట్ ఆర్యవైశ్య విద్యార్థులకు ఒక్కొక్క విద్యార్థికి 5,000 రూపాయలు చొప్పున మొత్తం 50 వేల రూపాయలను స్కాలర్షిప్లను అందించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ , ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి , ఆర్గనైజింగ్ సెక్రటరీ పాల్వాయి వెంకటేశ్వరరావు , ఉపాధ్యక్షులు విన్నమూరి వెంకట సుబ్బారావు , రాయపూడి బలరామమూర్తి , మీడియా కమిటీ చైర్మన్ కొత్తూరు రమేష్ , విద్యా కమిటీ నుండి గుంటుపల్లి వెంకటేశ్వరరావు , వేమిశెట్టి మోహన్ దాస్, ఖమ్మం నగర ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి రాయపూడి రవికుమార్ , వర్కింగ్ ప్రెసిడెంట్ మా శెట్టి వరప్రసాద్ , కోశాధికారి రాయపూడి జయరాం , ఉపాధ్యక్షులు కేసా వెంకట గురునాథం , కోడుమూరు భద్రయ్య , వెంకటేష్ ,ఇతర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు .

# ఆకస్మికంగా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన డిఎంహెచ్వో



**చింతపల్లి ,ఆగస్టు 28(జనం సాక్షి)** చింతపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పటల్ లో ఒపి, ఐపి,గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు,కుక్క కాటు,పాము కాటు మందులను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని, ఫీవర్ సర్వే చేయాలనీ అన్ని మందులు ,ఓ ఆర్ ఎస్ పాకెట్లు నిల్వ ఉంచుకోవాలని సూచించారు.వైద్య సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అత్యుత్తమ సేవలు అందించాలని సూచించారు...ఈ కార్యక్రమం లో చింతపల్లి పి హెచ్ సి.వైద్యులు డా. శ్రీదేవి ,డా ఇక్బాల్ పీహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన ఆనాటి నేతలే నేటి తరానికి ఆదర్శం



**మధిర, ఆగస్టు 28 జనంసాక్షి :**
పేద ప్రజలకోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన నాటి అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టులు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి అన్నారు.శుక్రవారం సిపిఐ సీనియర్ నేత మంగళగిరి రామాంజనం సతీమణి లీలావతి ప్రథమ వర్ధంతి సభ సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన మధిర పట్టణం సిద్ధార్థ బజార్ లో జరిగింది. ముందుగా నేతలు మంగళగిరి లీలావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో బెజవాడ రవిబాబు, మందడపు రాణి మాట్లాడారు.ప్రజా సమస్యలపై కమ్యూనిస్టు పార్టీ ఉద్యమించిన పోరాటాల్లో మంగళగిరిలో లీలావతి తన భర్త రామాం జనంతో కలిసి అనేక ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారన్నారు. 5 దశా బ్దాల కిందట ఎర్రజెండాతో పెనవేసుకున్న ఆమె జీవితం కడదాకా పోరాట స్ఫూర్తితోనే కొనసాగింది అన్నారు.వివిధ వర్గాల పీడిత ప్రజలకు మద్దతుగా నిలిచే విషయంలో భర్త రామాంజనంతో కలిసి లీలావతి నడిచారన్నారు. సమసమాజ నిర్మాణం కోసం పోరాడిన ఆనాటి లీలావతి లాంటి నేతలే నేటి తరానికి ఆదర్శం అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ఏ రహీం, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్,తలారి రమేష్,శిరివెరి శ్రీనివాసరావు, పరచూరి రాము, నీరుకొండ మురళి, కొండూరి నాగేశ్వరరావు, ఊట్ల రామకృష్ణ,మచ్చ వెంకటేశ్వరరావు, నరసింహారావు, వి. రామారావు తదితరులు పాల్గొన్నారు.




# వాసవీక్లబ్ ఆధ్వర్యంలో.. మట్టి గణేశ్ విగ్రహాలు పంపిణీ

**మణుగూరు, ఆగస్టు 28 (జనంసాక్షి):**
గణేష్ చతుర్థిని పురస్కరించుకుని మణుగూరు మండల ప్రజలకు వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణేశ్ విగ్రహాలు పంపిణీ చేశారు. బుధవారం పూలమార్కెట్ వద్ద 125 విగ్రహాలు వర్తక సంఘం అధ్యక్షులు దోసపాటి నాగేశ్వరరావు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు శ్యామ్ మాట్లాడుతూ... ప్రతి ఏటా పర్యావరణాన్ని పరిరక్షించాలని ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్ నియంత్రించాలనే ఉద్దేశంతో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మట్టి విగ్రహాలు పంపిణీ చేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ ఏడాది దానిని కొనసాగించి ప్రజలందరూ ఆనందంగా జీవించాలని వారి ప్రయత్నాల్లో విఘ్నాలు తొలగాలని ఆకాంక్షించామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు బండారు నర్సింహారావు, వనమా రామకృష్ణ, కడవెండి విశ్వనాథ గుప్తా, చిట్టూరి శేషబాబు, సముద్రాల కృష్ణమూర్తి, చిత్తలూరి రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

# నూనె జయానందం భౌతిక కాయానికి నివాళులు

**పి.ఏ.పల్లి,ఆగస్టు 28,(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలంలోని అంగడిపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ జూనియర్ జూనియర్ లైన్మెన్ నూనె జయానందం మరణించిన విషయం తెలుసుకొని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అంగడిపేట నందు వారి స్వగృహంలో నూనె జయనందం భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రభుత్వం నుంచి వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించారు.ఆయన వెంట మాజీ ఎంపీపీ వంగాల ప్రతాప్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కల గోవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి,వీరమల్ల పరమేష్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ,ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్,పాండు నాయక్,చంద్రారెడ్డి,శేఖర్ రెడ్డి,గండు సుధాకర్ స్థానికులు ఉన్నారు.





# సంక్షేమ హాస్టల్స్ డైట్ బిల్లులు విడుదల చేయాలి

**ఖమ్మం, (జనంసాక్షి):**
జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో సమస్యను పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న సంక్షేమ హాస్టల్ డైట్ బిల్లును విడుదల చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ కు పిడిఎస్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాల ప్రభావం వల్ల గురుకులాల్లో చదువుకుంటున్న విద్యార్థులు తడుచుకుంటూ విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నారు అద్దె భవనాలతో నడుపుతున్న హాస్టల్స్, గురుకులాల సొంత భవనాలను ఏర్పాటు చేయాలని, పెండింగ్లో ఉన్న హాస్టల్స్ డైట్ బిల్లులను విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు అజయ్, శ్రీకాంత్, ధరణి పాల్గొన్నారు..



దెందుకూరు గ్రామంలో శ్రీ బాలగణేష్ ను దర్శించుకున్న

# మధిర రూరల్ విద్యుత్ శాఖ అధికారులు

**మధిర ఆగస్టు 28 జనంసాక్షి:**
మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామం లో 40వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శ్రీ బాలగణేష్ అసోసియేషన్ గణనాథుడిని మధిర రూరల్ విద్యుత్ శాఖ అధికారులు ఏడిఇ అనురాధ, ఏఇ మైథిలి పాటుగా సిబ్బంది గురువారం దర్శించుకున్నారు. ముందుగా మండపం వద్ద విద్యుత్ పరంగా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను నిర్వాహకులకు అధికారులు వివరించారు అనంతరం అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అధికారులకు స్వామి వారి తీర్ధ, ప్రసాదాలను అందించారు. అలానే అధికారులను అసోసియేషన్ బాధ్యులు అయితం వెంకటేశ్వరరావు గారు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో శ్రీ బాలగణేష్ అసోసియేషన్ సభ్యులు, విద్యుత్ శాఖ సిబ్బంది సహ పలువురు పాల్గొన్నారు.



# మండలంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

**ఆళ్లపల్లి మండలం ఆగస్టు 28, (జనంసాక్షి):**
మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా వినాయక చవితి వేడుకలు.డప్పుల నృత్యాలతో వినాయకుని నవరాత్రుల సందర్భంగా గణపయ్య విగ్రహాలను ఊరే ఊరేగింపుగా తీసుకువెళ్లి పూలమాలలతో ముస్తాబుగా అలంకరించిన మందిరాలలో వినాయకుని ప్రతిష్ట చేయటం జరిగింది బొజ్జ గణపయ్య ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి గణనాథుని ఆశీస్సులు అందుకున్నారు.పలు గ్రామాలలో గణనాథుని విగ్రహాలు అందించిన విగ్రహ దాతలకు శాలువలతో సత్కరించిన వినాయకుని కమిటీ సభ్యులు.

# వినాయక చవితి పూజల్లో దేవభక్తుని కిషోర్ బాబు దంపతులు

**ఖమ్మం, ఆగస్టు 28, (జనంసాక్షి):**
వినాయక చవితి పర్వదినం సందర్భంగా గోపాల పురం 8వ డివిజన్ లో బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు, సూపర్ స్టార్ మహేష్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు - విజయ దంపతులు స్వగృహం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవభక్తుని కిషోర్ బాబు మాట్లాడుతూ ఈ నవరాత్రులలో ప్రజలందరూ ప్రత్యేక భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ప్రజ లందరూ సుఖ ఉండాలని కోరారు. ఈ సంద ర్భంగా ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు, బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలి





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని ముప్పారపు మురళీ ఫౌండేషన్ నిర్వాహకులు ముప్పారపు నాగేశ్వరరావు, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట అధ్యక్షులు ముప్పారపు నరేందర్ అన్నారు.బుధవారం వినాయక చవితి పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలో ముప్పారపు మురళీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సూర్యాపేట సహకారంతో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 నుండి మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలని కోరారు.రసాయనాలతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతులకు బదులుగా మట్టి విగ్రహాలను పూజించడం వల్ల నీటి కాలుష్యం జరగకుండా, జలచరాలకు హాని కలగకుండా పర్యావరణాన్ని కాపాడవచ్చని అన్నారు.ఇంట్లో పూజించే వందలాది మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్,ట్రస్ట్ గౌరవ సలహాదారు జె.శశిధర్, ఎంఈఓ దేశగాని శ్రీనివాస్ గౌడ్,సభ్యులు మొరిశెట్టి యోగి, కొత్త మల్లికార్జున్, బహురోజు ఉపేంద్ర చారి, ఉప్పల సత్యనారాయణ, ముప్పారపు ధనమ్మ, ముప్పారపు సువర్చలవాణి తదితరులు పాల్గొన్నారు.

**పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలి**

పర్యావరణహిత మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని శ్రీరామ్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు తోట శ్యామ్ ప్రసాద్ అన్నారు. బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని అలంకార్ బజార్ లో శ్రీరామ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో బంక మట్టితో చేసిన వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి, పూజించి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. దాదాపుగా 500 మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాసం జగన్, వీర్లపాటి రమేష్, గుడిపాటి సురేష్, పోతుగంటి మనోహర్, పాలవరపు రంగనాథ్, బొగ్గవరపు శ్రీనివాస్, మురారిశెట్టి శ్రీధర్, మహంకాళి రమేష్, బుర్ల మధు, గుడిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జలాల్‌పూర్‌లో కేజీబీవీను సందర్శించిన జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 28(జనంసాక్షి) :** మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి గురువారం రోజున కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించి, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో సోక్‌పిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తరువాత గ్రామంలోని ఇందిరమ్మ హౌసింగ్ పథకం లబ్ధిదారుల గృహాలను సందర్శించి, వారి సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్. భాస్కర్, ఏపీవో కృష్ణ మూర్తి, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఇందిర, టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ అమృత, కారోబార్ భార్గవి, పాఠశాల సిబ్బంది, ఇందిరమ్మ హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని
# మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విన్నపం



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 28 (జనంసాక్షి):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సర్పంచుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని సర్పంచుల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో గురువారం రోజున హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. త్వరలో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న దృష్ట్యా కనీసం ఇప్పుడు అయినా ప్రభుత్వం స్పందించాలని కోరారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయకపోతే సర్పంచులు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, కార్యదర్శులు కేశబోయిన మల్లయ్య, మన్నె పద్మా రెడ్డి, అంజయ్య గౌడ్, వెంకటాపురం రాజేందర్, వెంకట్ రామ్ రెడ్డి, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వీల్ చైర్ బహుకరణ...



**కోదాడ, ఆగస్టు 28 (జనం సాక్షి):** కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల కొరకు స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం వీల్ చైర్ ను ట్రస్ట్ సభ్యులు ఆసుపత్రి వైద్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు వీల్ చైర్ ఎంతగానో ఉపయోగపడుతుందని సహకరించిన దాతలు శివకోటి ఆంజనేయులు, కామాక్షమ్మ జ్ఞాపకార్థం శివకోటి ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలిపారు. కోదాడ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు చేస్తున్న సామాజిక సేవ అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రధాన కార్యదర్శి చారు గంధ్ల ప్రవీణ రాజశేఖర్, పబ్బ గీత, వంగవీటి రామారావు, శ్రీనివాసరావు, పత్తి నరేందర్, వెంకటరమణ, స్వాతి, ప్రసాద్, వైద్యులు నరసింహ, ఆసుపత్రి సిబ్బంది లావణ్య, జ్యోతి రమేష్ కొండల్ తదితరులు పాల్గొన్నారు.



## చాట్ల ఈదయ్య గారిని అభినందించిన జాలె బ్రదర్స్ నరసింహారెడ్డి తిలక్ రెడ్డి

**చందంపేట ఆగస్టు 28 (జనంసాక్షి)** చందంపేట మండలంలోని పెద్దమూల గ్రామానికి చెందిన చాట్ల ఈదయ్య ఉస్మానియా యూనివర్సిటీ ఫిజిక్స్ లో డాక్టరేట్ సాధించిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు జాలె బ్రదర్స్ నరసింహారెడ్డి తిలక్ రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టరేట్ అనేది విశ్వవిద్యాలయాలు అందించే అత్యున్నత అకడమిక్ డిగ్రీ ఇది ఒక నిర్దిష్ట రంగంలో లోతైన పరిశోధన వాటికి నైపుణ్యం చాలా అవసరం అన్నారు.. డాక్టరేట్ సంపాదించడానికి మాస్టర్స్ డిగ్రీతో పాటు సంవత్సరాల తరబడి ఇంటెన్సివ్ పరిశోధన చేసి తమ రంగంలోకి కొత్త జ్ఞానాన్ని అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది అన్నారు.. అదేవిధంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువులో రాణించి మన గ్రామానికి మండలానికి మంచి పేరు తేవాలన్నారు.. అదేవిధంగా పేద విద్యార్థులకు మా నుండి ఏ సహకారం కావాలన్న మేము అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దమూల గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ జాబితా విడుదల

**తుంగతుర్తి ఆగస్టు 28 (జనంసాక్షి)** మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ ల ముసాయిదా ఓటర్ల జాబితాను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శేషు కుమార్ విడుదల చేశార ఈ మేరకు ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట అన్ని గ్రామాల జాబితా విడుదల చేసినట్లు చెప్పారు ఇట్టి జాబితా పై అభ్యంతరాలు ఉన్నయెడల ఈనెల 28 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు కార్యాలయంలో తెలియజేయాలని కోరారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి భూమి పూజ చేశారు.చివ్వెంల మండలంలోని తుల్జారావుపేట గ్రామంలో బానోతు సంధ్య,షేక్ నజీరా బేగం, కీత లావణ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం వారు కొత్తగా మంజూరైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు.త్వరగా ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్,మాజీ జడ్పిటిసి చింతమళ్ళ రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నోజు నర్సింహ చారి, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి,నాయకులు మొగదాల లక్ష్మణ్ గౌడ్, పందిరి మల్లేష్ గౌడ్,పత్తిపాక వేణుధర్, పత్తిపాక వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షుడు మోహన్ బాబు, రంగారావు, బాలాజీ, అశోక్, సైదులు, త్రివేణి, బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.



# అన్ని విగ్రహాలను పూర్తి నిమజ్జనం జరిగేటట్టుగా ఏర్పాట్లను నిర్వహించాలి

**భువనగిరి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లు పరిశీలించిన స్థానిక శాసనసభ్యులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి**



**భువనగిరి (జనంసాక్షి):** భువనగిరి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అధికారులను పిలిచి గణేష్ నవరాత్రుల సంబంధించి భువనగిరి పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం మాట్లాడుతూ వర్షాకాలం వర్షాలు విపరీతంగా కురుస్తున్న సందర్భంగా భువనగిరి పెద్ద చెరువు వద్ద పెద్ద ఎత్తున నీళ్లు రావడం జరిగింది కాబట్టి అధికారులను పిలిపించి బోనగిరిలో సుమారు 300 విగ్రహాల ఏర్పాటు చేయడం జరిగింది. కావున అన్ని విగ్రహాలను పూర్తి నిమజ్జనం జరిగేటట్టుగా ఏర్పాట్లను నిర్వహించాలని ప్రత్యేకంగా గౌరవ ఎమ్మెల్యే కి అధికారులకు తెలియజేయడం జరిగింది ప్రత్యేకంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభ మణులు కుమార్ రెడ్డి స్పందించి అధికారులతో మాట్లాడినా సందర్భంగా అధికారులు స్పందించి అవసరమనుకుంటే పెద్ద చెరువు వద్ద వెహికల్ దిగబడకుండా వన్ ఫీట్ తో సిసి రోడ్డు కూడా అవసరం అనుకుంటే వేసి భువనగిరి గణేష్ ఘాట్ ఉండేలా ఏర్పాటును చేయాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ప్రత్యేకంగా ఎమ్మెల్యే కి భువన గిరి గణేష్ ఉత్సవ సమితి నుండి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భువనగిరి గణేష్ ఉత్సవ సమితి గౌరవ సలహాదారులు సురవి శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ నరసింహ చారి,ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ చందు, రాళ్ల బం డి కృష్ణ చారి, ఉపాధ్యక్షులు నామోజు రాజు, తాడూరి రాజ్ కుమార్, ట్రెజరర్ ఓకల రవీందర్, కానుగంటి ప్రేమ్ కుమార్, గాయపాక పృథ్వీ, నాగరాజు, కనుకుంట్ల రమేష్ , కొండల్ తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూర్ ఎస్ కేజీబీవీలో సెప్టెంబర్ 7న రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**ఆత్మకూర్ ఎస్...(జనంసాక్షి):** ఆత్మకూర్ ఎస్ కేజీబీవీ పాఠశాల లో సెప్టెంబర్ 7న హైదారాబాద్ లోజరిగే సదస్సు పోస్టర్ ను ఐఎఫ్టియుఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నర్సక్క పాల్గొని మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ ప్రైవేటు విభాగాల్లో ప్రధానంగా శాఖ ల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ కార్మికులతో పాటు స్కీమ్ వర్కర్స్ అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు .కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలనీ ,సీలింగ్ విధానాన్ని ఎత్తివేసి అన్ని రంగాలలోని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులు అందర్నీ పర్మినెంట్ చేయాలన్నారు .స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి వారిని పెర్మనెంట్ చేస్తూ కనీస వేతనాలను అమలు చేయాలి ఉద్యోగ భద్రత పని స్థలాలలో రక్షణ కల్పించాలి ఎనిమిది గంటల పని దినాన్ని పరిరక్షించాలి అందులో భాగంగా సెప్టెంబర్ 7వ తారీఖున హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు రాష్ట్ర సదస్సుకు ప్రభుత్వ రంగంలో పని చేస్తున్నటువంటి కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సుగుణక్క, వెంకటమ్మ, పద్మ, గునుగంటి సంధ్య, తాడిచర్ల గీత, జంపాల మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పూజలో పాల్గొన్న మాజీ వైస్ ఎంపీపీ



**రామన్నపేట, ఆగస్టు 28 (జనంసాక్షి):** మండలంలోని బోగారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక విగ్రహం వద్ద గురువారం మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్ యాదవ్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల ప్రగతికి, లక్ష్యాలకు ఎలాంటి విఘ్నాలు కలుగకుండా ఆ గణపతి అనుగ్రహించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో చిర్రగోని నవీన్, గోగు వెంకటరమణ,బద్దుల నరసింహ,గోగు యాదయ్య, తోట్పారి వరుణ్,చిర్రగోని సాయి కుమార్, బద్దుల మహావీర్, బద్దుల సద్గురు, యాదవ సంఘం కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు వాగులో గల్లంతయిన యువకుడు

**వాగు దాటుటకు పందెం వేసుకున్న యువకులు**

**రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్న పోలీసులు**



**కోదాడ, ఆగస్టు 28 (జనం సాక్షి):** అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామానికి చెందిన కిన్నెర ఉపేందర్ (23)అనే యువకుడు పాలేరు వాగులో గల్లంతయిన ఘటన గురువారం చోటు చేసుకుంది. గత మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల వలన పాలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. గొండ్రియాల గ్రామానికి సమీపం నుండి వాగు ప్రవహిస్తుంది. గురువారం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు వాగు దాటటానికి పందెం వేసుకున్నారు..వారిలో కిన్నెర ఉపేందర్ వాగు దాటే సమయంలో వరద ప్రవాహానికి గల్లంతయ్యాడు. యువకుడిని కనిపెట్టేందుకు పోలీసులు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

## తూప్రాన్ పేట కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా సాయిలు



**చౌటుప్పల్, ఆగస్టు 28 (జనంసాక్షి):** మండల పరిధిలోని తూప్రాన్ పేట గ్రామ కుమ్మరి సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం జరిగిన సమావేశంలో గ్రామ నూతన అధ్యక్షుడిగా పూసుకూరి సాయిలు, ప్రధాన కార్యదర్శిగా పూసుకూరి కుమార్, గౌరవ అధ్యక్షుడిగా పూసుకూరి సైదులు, ఉపాధ్యక్షుడిగా పూసుకూరి పురుషోత్తం, కోశాధికారిగా రమేష్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్, కో-కన్వీనర్లు తాడూరు వెంకటేష్, సిలివేరు వెంకటేష్, సిలివేరు నరేష్, తీగుళ్ల నరసింహ, అంజయ్య, యాదమ్మ, యాదయ్య, మహేష్, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూమిపై వినతి పత్రం ఇచ్చిన గ్రామస్తులు

## సర్వేనెంబర్ 232 ప్రభుత్వ భూమి సవరణ

**మునుగోడు ఆగస్టు28 (జనం సాక్షి):** మునుగోడు మండల పరిధి కిస్టాపురం గ్రామ దళిత కుటుంబాలు ప్రభుత్వ సర్వేనెంబర్ 232 లో సుమారు 50 నుండి 60 సంవత్సరాల నుండి తాత ముత్తాతల నుండి సేద్యం చేసుకుంటున్న కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన భూభారతి చట్టం క్రింద సాదా బైనామాను అమలులోకి తీసుకుంటున్న విషయం విధితమే,కానీ కిస్టాపురానికి చెందిన16 దళిత కుటుంబాలు సాదా బైనామాతో పట్టా చేయమని కోరగా అక్కడున్నటువంటి అధికారులు ప్రభుత్వ భూమిని సాదా బైనామాలు పట్టా చేయకూడదని నిరాకరించడంతో వెనుదిరిగారు. అదే రెవెన్యూ అధికారి ఇద్దరు వ్యక్తుల దగ్గర దరఖాస్తులు తీసుకొని సర్వే చేస్తున్నారని సర్వేనెంబర్ 232 లో గల ప్రభుత్వ భూమిని సాదా బైనమాతో పట్టా చేస్తున్నారని గ్రామస్తులు మండల రెవెన్యూ అధికారి నేలపట్ల నరేష్ కి వినతి పత్రం అందజేశారు. పేద ప్రజల సంక్షేమం కోరే రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా దళిత జాతి పక్షాన నిలబడి దళితులకు న్యాయం చేయమని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ కార్యకర్త బోయ లింగస్వామి,నందిపాటి వెంకన్న,బోయ గోపాల్, సుక్కయ్య,తలారి రాములు,బోయ లింగయ్య,ఉషమ్మ, నందిపాటి పెద్దలు, నందిపాటి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పన్ను బకాయిలను వేగవంతంగా వసూలు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** గ్రంథాలయ పన్ను బకాయిలను వేగవంతంగా వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అధికారులను ఆదేశించారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని జిల్లా గ్రంథాలయ కేంద్రంలో మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ అధికారితో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో గ్రంథాలయ పాత పన్ను బకాయిలు, నూతన పన్నులు వసూలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ, డిపిఓ యాదగిరి,ఆడిటర్ శ్యాంసుందర్ ప్రసాద్,మున్సిపల్ కమిషనర్లు హన్మంతరెడ్డి, రమాదేవి, శ్రీనివాసరెడ్డి, అశోక్ రెడ్డి,మున్వర్ అలీ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలను పరిష్కరించాలని సీపీఎం ధర్నా



**చౌటుప్పల్, ఆగస్టు 28 (జనం సాక్షి):** మండల పరిధిలోని చిన్నకొండూర్ గ్రామంలోని నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, సీపీఎం మండల కార్యవర్గ సభ్యుడు చింతల సుదర్శన్, ఆదిమూలం నందీశ్వర్, ఎలక రాజు యాదగిరి, చీమకండ్ల శ్రీరాములు, చింతల మల్లేష్, తూర్పునూరు జంగయ్య, బక్క యాదయ్య, ఎస్కె ఇబ్రహీం, ఘర్ష లింగస్వామి, కొంతం రామకృష్ణారెడ్డి, చెరుకు సురేష్, ఎలకరాజు, ఎలకరాజ్ ఆంజనేయులు, షబ్బీర్, యాదయ్య, అచ్చయ్య, బాలు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల ప్రాణాలు పోతున్న పాలకులకు పట్టదా

**ఇంకా ఎందరి ప్రాణాలు పోతే స్పందిస్తారు..నీళ్లు పోవడానికి తక్షణం భువనగిరి - చిట్యాల జాతీయ రహదారి నాగిరెడ్డిపల్లి దగ్గర హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలి సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్. డి జహంగీర్ డిమాండ్**



**భువనగిరి రూరల్, ఆగస్టు 28 (జనంసాక్షి)**

చిట్యాల నుండి భువనగిరి మీదుగా జగదేవపూర్ వరకు ప్రయాణికులు, భారీ వాహనాలు వెళ్లే ప్రధాన జాతీయ రహదారి భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి, నందనం గ్రామాల మధ్యన ఉన్న బ్రిడ్జిని వెడల్పు, ఎత్తు లేకపోవడంతో వచ్చిన వరదతో ప్రయాణికుల ప్రాణాలు పోగొట్టుకుంటున్న పాలకులకు పట్టదా..? ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే పాలకులు స్పందిస్తారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా నాగిరెడ్డిపల్లి -నందనం గ్రామాల మధ్యన జాతీయ రహదారి పైన నీళ్లు పోవడానికి తక్షణం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సూచించారు.

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నందనం నాగిరెడ్డిపల్లి మధ్యన రోడ్డుపై నుంచి నీళ్లు పోతున్న ప్రాంతాన్ని సందర్శించిన అనంతరం "నిరసన " కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ గత 10 నుంచి 12 సంవత్సరాలుగా నాగిరెడ్డిపల్లి నందనం మధ్యన రోడ్డు నుండి నీళ్లు పోవడానికి ఉన్న బ్రిడ్జి సరిపోకపోవడంతో అనేకసార్లు చిన్న వర్షానికి కూడా వాహనాలు ప్రయాణికులు రోడ్డు దాటడంలో ఇబ్బందులు పడుతున్నారని, ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. భువనగిరి పట్టణం మొదలుకొని మండల పరిధిలోని 10 గ్రామాలకు పైగా చెరువులు నుండి అలుగులు పోయడంతో ఆ నీళ్లు మొత్తం కూడా ఈ జాతీయ రహదారి పైన చిన్న బ్రిడ్జి నుండి నీళ్లు అవతలి భాగం పోవడానికి లోతు వెడల్పు సరిపోక రోడ్డు పైనుండి నీళ్లు వెళ్తున్నాయని నీళ్ల లోతు ప్రయాణికులకు సరైన అవగాహన లేక నీళ్లు దాటుతూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. పాలకులు వర్షాలకు నీళ్లు వచ్చినప్పుడు ప్రజలు, రాజకీయ పార్టీలు ఆందోళన చేసినప్పుడు కంటి తడుపు చర్యలు తప్ప పరిష్కారం చూపడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి పలుమార్లు సిపిఎం ఆధ్వర్యంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరిన పట్టించుకోవడంలేదని అన్నారు. వివిధ జిల్లాలను రాష్ట్రాలను కలుపుతూ కొనసాగుతున్న ఈ జాతీయ రహదారి చాలా కీలకమైనదని, వందలాది ట్రాన్స్పోర్ట్ వెహికల్స్, వేలాదిమంది ప్రయాణికులు ఈ రోడ్డు వెంబడి నిత్యము రాకపోకలు కొనసాగిస్తారని ఇలాంటి రోడ్డు విషయంలో పాలకులు నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. గత రెండు రోజులుగా ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులతో పాటు జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం స్పందించి హై లెవెల్ బ్రిడ్జిని తక్షణం నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని జహంగీర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, భువనగిరి మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, మండల నాయకులు వడ్డబోయిన వెంకటేష్, గునుగుంట్ల శ్రీనివాస్, అబ్దుల్లాపురం వెంకటేష్, కొండపురం యాదగిరి, జిట్టా అంజిరెడ్డి, ఎదునూరి వెంకటేష్, సురుపంగా ప్రకాష్, ఆయా గ్రామాలకు సంబంధించిన సిపిఎం సభ్యులు కడారి కృష్ణ, ఎండి. జహంగీర్, కొల్లూరి సిద్దిరాజు, మొగిలిపాక సుధాకర్, గంగదారి గణేష్, బీస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



**అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పి. స్నేహ బాధ్యతలు స్వీకరణ**

దేవరకొండ కోర్టు అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పి. స్నేహ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన కే వి ఎస్ హరీష్ బాబు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ పి స్నేహ కు న్యాయశాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాతంగి వీరబాబు, సూపరిటెండెంట్ గిరిధర్, అక్కెళ్ళ శ్రీనివాస్, అలీ, సబ్బుర్, అలీమ్ దేవేందర్,మురళి , మోతియా,శంకర్, రాజు, దినేష్,సబియా, నాయుడు, చందు తదితరులు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

జనంసాక్షి @ దేవరకొండ

## గణపవరంలో విషాదం..

**కోదాడ, ఆగస్టు 28 (జనం సాక్షి):**

కోదాడ మండలం గణపవరం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కుక్కడపు మనోజ్ (13) అనే బాలుడు బుధవారం చెరువులో చేపలు పట్టడానికి వెళ్లి మృత్యువాత పడ్డాడు. గ్రామస్తులు కథనం ప్రకారం మనోజ్ కోదాడలో ఒక ప్రైవేట్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడు. బుధవారం పాఠశాలకు సెలవు కావడంతో ఇంటి దగ్గర ఉండి చేపల వేటకు వెళ్లి చెరువు తూములో పడి మరణించాడు. బాలుడు మరణంతో గ్రామంలో విషాదం నెలకొన్నది.

## వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

వినియోగదారులకు నమ్మకమైన సేవలను అందించి వారి మన్ననలను పొందాలని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పెండెం చంద్రశేఖర్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో తాటిబెల్లం టీషాపును ప్రారంభించి మాట్లాడారు.తాటిబెల్లంలో పోషక విలువలు పుష్కలంగా ఉంటాయని అన్నారు.యువత స్వశక్తితో ఎదిగి ఆదర్శంగా నిలవాలని అన్నారు. అనంతరం నిర్వాహకులు తాటి వెంకటేశ్వర్లు,హరిత మాట్లాడుతూ తాటిబెల్లం టీ తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు జీర్ణక్రియ మెరుగుపడుతుందని అన్నారు.తాటి బెల్లం కాలేయాన్ని,రక్తాన్ని శు భ్రపరచడంతోపాటు శరీరంలో వ్యర్థాలను బయటకు పంపు తుందని తెలిపారు.ఈ కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్లు గం దూరి రమేష్, అన్నెపర్తి రాజేష్, బొలిశెట్టి మధు, లక్ష్మణ్, ఆంజ నేయులు,వెంకటేశ్వర్లు, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జాలే తిలక్ రెడ్డి జన్మదిన వేడుకలు

చింతపల్లి, ఆగస్టు 28(జనం సాక్షి)

చింతపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు , ప్రముఖ వ్యాపారవేత జాలే తిలక్ రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్,బిస్కెట్స్, పంపిణీ చేశారు.. ఎక్స్ రోడ్ మీద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అరెకంటి జగన్, చెట్టిపల్లి నాగరాజు, సాయి, చిరంజీవి, పాల్గొన్నారు..



## అంబేద్కర్ చౌరస్తాలో ప్రమాదకరంగా సర్కిల్ రింగ్ డివైడర్

**కొండమల్లేపల్లి, ఆగస్టు 28 (జనంసాక్షి):**

కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తాలో ప్రమాదకరంగా మారిన సర్కిల్ రింగ్ డివైడర్ పట్టించుకోని అధికారులు పోలీసులు ప్రజాప్రతినిధులు. నాలుగు ప్రధాన రహదారులు కలిగిన చౌరస్తాలో వివిధ ప్రాంతాల నుండి రోజుకు నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ జామ్ భారీగా అవుతోంది. చౌరస్తాలో పోలీసులు, గ్రామ పంచాయతీ అధికారుల అనుమతి లేకుండా నిత్యం ఏదో ఒక వేడుకలకు భారీ ఫ్లెక్సీలు ఏర్పాట్లు చేయడం వల్ల కొంత రోడ్డు ప్రమాదలకు దారితీస్తోంది. గతంలో గ్రామ పంచాయతీ అధికారులు సర్కిల్ రింగ్ డివైడర్ ను భవిష్యత్తు వాహనాల దృష్ట్యా పెద్దగా నిర్మించారు. రింగ్ డివైడర్ పెద్దగా నిర్మించడంతో తరచూ వాహనాల ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో రింగ్ డివైడర్ వద్ద రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. మరి ముఖ్యంగా దేవరకొండ నుండి సాగర్ వైపు వెళ్లే భారీ వాహనాలు రింగు డివైడర్ వెడల్పుగా



ఉండడంతో అదుపుతప్పి వాహనాల టైర్లు పేలిపోవడం, రోడ్డు ప్రమాదాలు, వాహనదారులకు, పాదాచారులకు, వివిధ వర్గాల వ్యాపారస్తులకు చాలా ఇబ్బందులుగా మారిపోయింది. గ్రామ పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చౌరస్తా రింగ్ డివైడర్ సైజును తగ్గించాలని స్థానిక ప్రజలు, వ్యాపారస్తులు కోరుకుంటున్నారు. ఎస్ఐ అజ్మీరా రమేష్ ఆధ్వర్యంలో వాహనదారుల రాకపోకలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ట్రాఫిక్ నియంత్రణలు కఠినంగా అమలు చేస్తున్నా చౌరస్తా రింగ్ డివైడర్ వెడల్పుగా ఉండడంతో ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. వాహనాలు, ప్రయాణీకులు, స్థానిక ప్రజలతో కిటకిటలాడే చౌరస్తాలో రోడ్డు ప్రమాదలను నివారించాలంటే వెంటనే రింగ్ డివైడర్ సైజు తగ్గించాలని ఎప్పటి నుండో చర్చ జరుగుతోంది. ఎస్ఐ అజ్మీరా రమేష్ ప్రత్యేక చొరవ తీసుకొని సర్కిల్ రింగ్ డివైడర్ సైజు తగ్గించే ప్రయత్నం చేయాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**



ఉద్యమకారుల కు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఈనెల 30 నుంచి జరిగే సమావేశాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి లింగయ్య,తెలంగాణ ఉద్యమకారుల జెఏసి జిల్లా అధ్యక్షుడు కోడి సైదులు యాదవ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉద్యమకారులు స్వరాష్ట్రమే ధ్యేయంగా ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసేలా ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమకారులకు 250 గజాల ఇండ్ల స్థలం, నాలుగు గదుల ఇండ్ల నిర్మాణం, 30 వేల పెన్షన్ సౌకర్యం కల్పించి, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు.ఉద్యమకారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా విద్య, వైద్యం, 20 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధన ఉద్యమంలో సుమారు 1200 మంది అమరులైనారని, అమరులైన కుటుంబాలను గత ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైందని అన్నారు.ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు.



## గణనాథుని ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):

సకల విఘ్నాలను తొలగించి శుభాలను ప్రసాదించే గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని కృష్ణకాలనీలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేశోజు రాజేష్, పిట్టల సత్యకృష్ణ పుట్టినరోజు సందర్భంగా కిషోర్ థియేటర్ సమీపంలో నెలకొల్పిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేశోజు రాజేష్ పుట్టినరోజు సందర్భంగా దేశోజు యాదగిరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. ప్రజలందరికీ సకల శుభాలు జరగాలని,ప్రారంభించే పనులలో విఘ్నాలు తొలగి మంచి జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జహీర్,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నారాయణ,రాజు, వేణు, కృష్ణ,బాలయ్య, త్రినాథ్, మహేందర్, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి,మిల్కి రాజు,మల్లయ్య, రామ్మూర్తి, విజయ్, దేశోజు నిఖిత తదితరులు పాల్గొన్నారు.



### అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## మట్టి గణపతుల పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, ఆగష్టు 28(జనంసాక్షి) :**

అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని భక్త ఆంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో వినాయక చవితి సందర్భంగా 800 మట్టి గణపతుల విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మట్టి గణపతుల విగ్రహాలనే ఇంటికి తీసుకువెళ్లి వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలని, ఇలా చేస్తే పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షులు కడవేరు వెంకటేశం, మార్కండేయ స్వామి అధ్యక్షులు డా. సీత సత్యనారాయణ, యువజన సంఘం అధ్యక్షులు జోగు రవీందర్, కార్యదర్శి వేముల నరేష్, సహాయ కార్యదర్శి మహేశ్వరం ప్రసాద్, కోశాధికారి వల్లలా బాలరాజు, సహాయ కోశాధికారి కొయ్యడ లింగస్వామి, సాంస్కృతిక కార్యదర్శి గుండు శ్రీధర్, బిజ్జా బాలకృష్ణ, క్రీడల కార్యదర్శి సిద్దుల దయాకర్, గుజ్జ పద్మరుషి, సభ్యులు వర్కాల గణేష్ కుమార్, గంజి నర్సింహా, జోగు లక్ష్మినారాయణ, చిట్టిపోలు శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

చౌటుప్పల్, ఆగస్టు 28 (జనం సాక్షి):

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో విష జ్వరాలతో బాధపడుతున్న రోగులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని, అయితే డాక్టర్లు వారికి కనీస వైద్య పరీక్షలు, థర్మామీటర్, బీపీ చెకప్ వంటివి చేయకుండానే, కరోనా రోగుల మాదిరిగా దూరం నుంచి మందులు రాసి పంపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత వచ్చే రోగులను చూడకుండా, సమయం అయిపోయిందని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి వెళ్లిపోతున్నారని తెలిపారు. ప్రభుత్వ విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, సమయపాలన పాటించకుండా ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్న డాక్టర్లపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉడత రామలింగం, కొండూరు వెంకటేష్, రొండి నరసింహ, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములుతో పాటు పలువురు సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల జాతర

**చౌటుప్పల్, ఆగస్టు 28 (జనం సాక్షి):**

మండలం పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి బోనాల జాతర గురువారం ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో గౌడ కులస్తులు కన్నుల పండువగా బోనాలు సమర్పించారు. వినాయక చవితి మరుసటి రోజున కంఠమహేశ్వర స్వామికి బోనాలు సమర్పించడం తమ ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. స్వామివారికి నైవేద్యాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.

## భవన నిర్మాణ కార్మిక చట్టాలను సక్రమంగా అమలు చేయాలి

**తుంగతుర్తి ఆగస్టు 28 (జనంసాక్షి)**

భవన నిర్మాణ కార్మికుల చట్టాలను ప్రభుత్వం సక్రమంగా అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనంతుల మల్లయ్య ఎలుక సోమయ్య గౌడ్ లు అన్నారు గురువారం మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల మహాసభలు పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు మళ్లించే ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు..ఈ మేరకు దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న1996 భవన నిర్మాణ కార్మిక చట్టంను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రైవేట్ కంపెనీల ఆధ్వర్యంలో కాకుండా నేరుగా వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు కార్మికులకు అందించాలన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణం,సహజ మరణం,శాశ్వత,పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పుకోవాలనే



నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. వెల్ఫేర్‌బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి నిధులను దారి మళ్లించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వమే కార్మికులకు సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు నుంచి అందించాలన్నారు.బషీర్బాగ్ విద్యుత్ పోరాటంలో మరణించిన అమరవీరులకు సభ ప్రారంభానికి ముందు నివాళులు అర్పించారు. అనంతరం మండలం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులుగా బోయిని మల్లయ్య,అధ్యక్షులుగా ఎనగందుల రమేష్,ఉపాధ్యక్షులుగా వెంకన్న,కమలాకర్ ప్రధాన కార్యదర్శిగా జలంధర్ సహాయ కార్యదర్శులుగా సురేష్,పరశురాములు కోశాధికారిగా కరిమల శేఖర్ కమిటీ సభ్యులుగా గంగాధర్, రమేష్, రాజశేఖర్, సోమయ్య ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం లో బాలాజీ, నాగేష్, సోమయ్య, శేఖర్,ఉపేందర్, అబ్బాస్, సతీష్, యాదగిరి, వెంకటేశ్వర్లు,నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగానికి యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వ విఫలం

### తాటికొండ సీతయ్య.. మాజీ ఎంపీపీ..

తుంగతుర్తి ఆగస్టు 28 (జనం సాక్షి)

తెలంగాణ రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వ యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు గురువారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘంలో రైతందానికి యూరియా సరఫరా చేయాలని కోరుతూ సీఈవో యాదగిరికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రైతులు వరి నాట్లు వేసుకొని యూరియా కోసం పడిగాపులు పడే పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వం లో దాపురించిందని అన్నారు గత కెసిఆర్ ప్రభుత్వం లో రైతాంగానికి కావలసినంత యూరియా సరఫరా జరిగిందని నేడు కేంద్ర.. రాష్ట్ర.. ప్రభుత్వాలా వైఫల్యం వలన రైతాంగానికి వరి నాట్లకు.. పత్తి చేలకు సరిపడా యూరియా దొరకడం లేదని అన్నారు.. ఈ కార్యక్రమం లో మండల నాయకులు దొంగరి శ్రీనివాస్. గాజుల యాదగిరి. గుండగాని దుర్గయ్య.. బోయిని భాస్కర్. కొండగడుపుల నాగయ్య. ఉప్పుల



నాగమల్లు.. పూర్ణ నాయక్. శ్రీను నాయక్. శంకర్ నాయక్. గోపగాని వెంకన్న. రాములు నాయక్.. మన్నూరు పోతారాజు. ప్రవీణ్. కడారి దాసు తదితరులు పాల్గొన్నారు..

# సమాజహితుడు జడల వెంకటేశ్వర్లు : సంస్మరణ సభలో వక్తలు






**కారేపల్లి, అగష్టు28(జనంసాక్షి) :** సమాజహితుడు తెలంగాణ ఉద్యమనేత అమరజీవి జడల వెంకటేశ్వర్లు అని వివిధ పార్టీల నాయకులు కొనియాడారు. గురువారం మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ నేత జడల వెంకటేశ్వర్లు సంస్మరణ సభ కారేపల్లిలో జిన్నింగ్ మిల్‌లో జరిగింది. ఈసందర్భంగా జరిగిన సభలో టీజేఎస్ రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్‌రావు, అఖిలభారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర్సయ్య యాదవ్ లు అన్నారు. కమ్యూనిజం భావంను బలంగా నమ్మే అమరజీవి జడల వెంకటేశ్వర్లు, తెలంగాణ ఉద్యమంలో ధైర్యంగా ముందుండి పోరాడారన్నారు. కారేపల్లిలో అన్ని వర్గాలను కదిలించి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ సాధించిన తర్వాత కూడా ప్రజా సేవకు అంకితమైన మహా నేత జడల అని అన్నారు. ఆయన లేని లోటు కుటుంబానికే కాక ఈప్రాంత ప్రజలందరికి తీరనిదన్నారు. ఈకార్యక్రమంలో కారేపల్లి, కామేపల్లి సోసైటీ చైర్మన్లు దుగ్గినేని శ్రీనివాసరావు, పుచ్చకాయల వీరభద్రం, న్యాయవాది నర్సింగ్ శ్రీనివసరావు, సీపీఐ(ఎం) నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, కే.నరేంద్ర, తలారి దేవప్రకాశ్, కొత్తూరి రామారావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నం వీరేందర్, హన్మకొండ రమేష్, ఎస్‌కె.గౌసుద్దీన్, భూక్యా చందు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ దేవ్లానాయక్, అడ్డగోడ ఐలయ్య, బానోత్ రాంమ్మూర్తి, మేదరి వీరప్రతాఫ్(టోనీ), మల్లెల నాగేశ్వరరావు, ఆదెర్ల రాములు, బోళ్ల రమేష్, మాస్ లైన్ నాయకులు గుగులోత్ తేజ్యానాయక్, యాదవ్ సంఘం నాయకులు చిత్తారు సింహాద్రి యాదవ్, మలిదు వెంకటేశ్వర్లు యాదవ్ కడారి వెంకట్ యాదవ్, దేగల ఉపేందర్ యాదవ్,పల్లంపాటి ఉపేందర్ యాదవ్, టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు రాజేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**నివాళ్లు అర్పించిన ఎంపీ, ఎమ్మెల్సీలు**

ఉద్యమ నేత జడల వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమానికి ఖమ్మం ఎంపీ వద్దిరాజు రవీచంద్ర, ఎమ్మెల్సీ తాత మధులు హాజరైనారు. జడల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట దిండిగల రాజేందర్, లాకావత్ గిరిబాబు, వాంకుడోత్ జగన్ తదితరులు పాల్గొన్నారు.




# బాల్యవివాహాలను నిర్మూలిద్దాం- బాలికల హక్కులను కాపాడుదాం

**అనంతారం గ్రామపంచాయతీ వద్ద ప్రతిజ్ఞ చేయిస్తున్న మండల కమ్యూనిటీ మొబిలైజర్ వగ్గు సోమన్న**

పెన్ పహాడ్, ఆగస్టు 28 (జనం సాక్షి) : బాల్య వివాహాలను నిర్మూలించి బాలికల హక్కులను కాపాడాలని, ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ మండల కమ్యూనిటీ మొబిలైజర్ ఒగ్గు సోమన్న అన్నారు గురువారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బాల్యవివాహాలు లేని భారత్ గా తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలలోపు అబ్బాయికి 21 సంవత్సరాల లోపు పెళ్లిళ్లు చేస్తే చట్ట ప్రకారం లక్ష రూపాయల జరిమానా, రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. ఎక్కడైనా చిన్నతనంలో పెళ్లిళ్లు చేసినట్లు తెలిస్తే 1098, ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ బేగం, అంగన్వాడి ఆయా కవిత, సిఆర్పిఎఫ్ సభ్యులు మామిడి పరంధాములు, ఖాదర్ సాబ్, నాగయ్య ,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సినీహీరో అక్కినేని నాగార్జున పుట్టినరోజు వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రముఖ సినీహీరో అక్కినేని నాగార్జున పుట్టినరోజు వేడుకలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోగురువారం యువ సామ్రాట్ అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి.నరేందర్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలభారత చిరంజీవి యువత రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బైరు వెంకన్న గౌడ్ చేతుల మీదుగా రోగులకు,వారి సహాయకులకు అల్పాహారం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాగార్జున అభిమానులు సమాజ సేవలో ముందుండాలన్నారు. పేదవారికి అల్పాహారం పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు మర్రి రాజశేఖర్, ఎలుగూరి రాంబాబు గౌడ్, నాగరాజు, సూరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 5న కారేపల్లి పశువుల సంత వేలం

**కారేపల్లి, అగష్టు28(జనంసాక్షి) :** కారేపల్లిలోని పశువుల సంత నిర్వాహణ హక్కులకు సెప్టెంబర్ 5న వేలంపాట నిర్వహించనున్నట్లు శ్రీవేంకటేశ్వరస్వామి(సంత) ఆలయ ఈవో నల్లమోతు శేషయ్య తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కారేపల్లి సంతలో పశువులు, మేకలు, గొర్రెస్త్ర, కూరగాయాలు, తాజాపానీయాలు వంటివి క్రయవిక్రయాలు జరుగుతాయన్నారు. సంతలో క్రయ,విక్రయలు జరిపే వారి నుండి ఏడాది పాటు రుసుం వసూలు చేయుటకు హక్కు కల్పనకు వేలం పాటను నిర్వహించటం జరుగుతుందన్నారు. కారేపల్లి దేవాలయ అవరణంలో జరిగే వేలం పాటలో పాల్గను వారు షెడ్యూల్ ఫారం కొరకు రూ.500, డిపాజిట్ రూ.50వేలు ఈవో, శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం పేర డీడీ తీయాల్సిఉంటుందన్నారు. హక్కుదారుడు దేవస్థానం సంత వారు సూచించిన రేట్ల ప్రకారం మాత్రమే రుసుం వసూలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు 99892 57240 లను కోరారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇంచార్జీ మూడు మోహన్ చౌహన్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# 30న కొబ్బరి కాయల అమ్మకాని వేలం

**కారేపల్లి, అగష్టు28(జనంసాక్షి) :** దసరా సందర్భంగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి అలయ ప్రాంగణంలో నిర్వహించే జాతరలో కొబ్బరికాయల అమ్మకానికి వేలం పాటను ఈనెల30న నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు ఒక ప్రకటనలు తెలిపారు. సెప్టెంబర్ 26 వ తేదీ నుంచి అక్టోబర్ 6వ వరకు 11రోజులు పాటు జరిగే జాతరలో కొబ్బరి కాయలు, పూజసామాగ్రీ అమ్మకాలకు జూలై 17, 28, ఈనెల 7వతేదిలలో జరిగిన వేలం పాటలలో పాటదారులు ముందుకు రాలేదు. దీంతో కొబ్బరికాయల వేలం వాయిదావేయటం జరిగిందని తెలిపారు. దీనికి సంబంధించి ఈనెల 30వతేదిన వేలం పాట నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# గ్యాస్ సిలిండర్ పేలి వ్యక్తికి గాయాలు

**హాలియా అగష్టు28(జనంసాక్షి) :** జనం సాక్షి ఆగస్టు 28 హ లియా మున్సిపాలిటీ పరిధిలో టి ప్రవీణ్ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి త్రివ గాయాల ఇబ్బంది పడుతుండగా 108 కి సమాచారా అందించడంతో తక్షణమే స్పందించి గాయపడ్డ ప్రవీణ్ కు ప్రమోచికిత్స అందించి సాగర్ లోని కమలా నెహ్రూ హాస్పిటల్ కి తరలించారు ఈ కార్యక్రమంలోEmt సునీల్ కుమార్ pilot రాజేష్ పాల్గొన్నారు.



# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

**గుర్రంపోడు ఆగస్టు 28 (జనంసాక్షి)** గుర్రంపోడు మండల కేంద్రంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ మహొత్సవం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-% సర్వాయి పాపన్న తెలంగాణ వీరస్వాతంత్ర్య సమరయోధుడని, ఆయన పోరాటమే నేటి తరానికి స్ఫూర్తి కావాలని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడిన పాపన్నను గుర్తుంచుకోవడం ప్రతి తెలంగాణవాసి కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షులు తగుళ్ల సర్వయ్య, జిల్లా, మండల నాయకులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

